ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.07.01.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంస్కరణలు క్షేత్ర స్థాయిలో అమలైతేనే వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోగలమని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
2. సుప్రీం కోర్టు, కేంద్ర జల సంఘం, కేంద్ర ప్రభుత్వం వద్ద బలమైన వాదనలు వినిపించి కృష్ణ, గోదావరి జలాలలో తెలంగాణ నీటి హక్కులు సాధిస్తామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.
3. రాష్ట్రంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేయడం కోసమే స్వీట్, కైట్ ఫెస్టివల్, హాట్ ఎయిర్ బెలూన్ షో లు నిర్వహిస్తున్నట్లు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.
4. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చూపించాలన్న లక్ష్యంగా రాష్ట్రంలో సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నామని క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.

--------------------------------

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

దేశంలో బొగ్గు రంగం పనితీరు, తీసుకొస్తున్న సంస్కరణలు, సంస్థాగతంగా తీసుకురావల్సిన మార్పులు వంటి వాటిపై చర్చించేందుకు హర్యానాలోని మానేసర్ లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన రెండు రోజుల పాటు చింతన్ శిబిర్ కార్యక్రమం జరిగింది. దేశంలోని పీఎస్‌యూల పని తీరు మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, సంస్కరణల గురించి చర్చించారు. 2030 నాటికి సాధించాల్సిన లక్ష్యాలపై ప్రణాళికలు రూపొందించుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. సంస్కరణలు క్షేత్ర స్థాయిలో అమలు

అయితేనే వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునే అవకాశం ఉంటుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

**జీఎస్**

-----------------------------

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

సుప్రీం కోర్టు, కేంద్ర జల సంఘం, కేంద్ర ప్రభుత్వం వద్ద బలమైన వాదనలు వినిపించి కృష్ణగోదావరి జలాలలో తెలంగాణ నీటి హక్కులు సాధిస్తామని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కృష్ణా, గోదావరి జలాల విషయంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామని తెలిపారు. హుజూర్ నగర్ లో కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల, భవనాలకు శంకుస్థాపనలు చేసిన అనంతరం మంత్రి సుమారు 2 కోట్ల రూపాయల విలువైన షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

**పీటీసీ నల్లగొండ**

**-----------------------------**

**స్వీట్, కైట్ ఫెస్టివల్**

రాష్ట్రంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేయడం కోసమే స్వీట్, కైట్ ఫెస్టివల్, హాట్ ఎయిర్ బెలూన్ షో నిర్వహిస్తున్నట్లు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. హైడ్రా పునరుద్ధరించిన చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్ జరుగుతుందన్నారు. కైట్, స్వీట్ ఫెస్టివల్ పై మంత్రి ఈరోజు అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ లో ఈ ఉత్సవాలు జరుగుతాయని, 40 మంది అంతర్జాతీయ, 55 మంది జాతీయ గాలిపటాల నిపుణులు హాజరవుతారన్నారు. అలాగే ఈ నెల 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు మంత్ర వెల్లడించారు. ఈ నెల 16, 17 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలో డ్రోన్ షో జరుగుతుందని తెలిపారు.

**బైట్ మంత్రి జూపల్లి**

**జీఎస్**

------------------------------

**సీఎం కప్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో సీఎం కప్ టార్చ్ ర్యాలీని క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు.. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు  అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేలా చేయడమే లక్ష్యంగా సీఎం కప్ నిర్లహిస్తున్నామని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక బడ్జెట్ లో 800 కోట్ల రూపాయలు క్రీడలకు  కేటాయించామన్నారు.

**డెస్క్**

------------------------------

**వివేక్ వెంకటస్వామి**

ప్రజలకు సురక్షితమైన, ప్రజా రవాణా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈ రోజు మంచిర్యాల జిల్లా మందమర్రి ఆర్టీసీ బస్టాండ్లో నూతన బస్సు సర్వీసులను  ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ...

**బైట్....మంత్రి వివేక్ వెంకటస్వామి**

**పీటీసీ మంచిర్యాల**

--------------------------------

**మంత్రి సీతక్క**

ఆదివాసీ గిరిజన విద్యార్థులకు క్రీడల్లో నైపుణ్యతను ప్రోత్సహించడం రాష్ట్ర స్థాయిలో అవకాశాలు కల్పించడమే 6వ రాష్ట్ర స్థాయి గిరిజన సంక్షేమ క్రీడా పోటీల ముఖ్య ఉద్దేశ్యమని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఐటిడిఏ ఏటూరునాగారంలో ఈరోజు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను మంత్రి సీతక్క  ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

**బైట్ సీతక్క**

**PTC Mulugu**

----------------------------

**గుత్తా**

కవిత వచ్చి విజ్ఞప్తి చేయడంతోనే ఆమె రాజీనామాను ఆమోదించినట్లు తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. భావోద్వేగంతో రాజీనామా చేసినప్పుడు కొంతకాలం వేచిచూస్తామని.. ఆమె విషయంలోనూ అదే జరిగిందన్నారు. హైదరాబాద్‌లో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్తగా పార్టీలు పెట్టాల్సినంత అవసరం లేదన్నారు. కొత్త పార్టీ వచ్చినా మనుగడ కష్టమని, గతంలో వచ్చిన పలు రాజకీయ పార్టీలు కనుమరుగయ్యాయని ఆయన గుర్తు చేశారు.

**జీఎస్**

----------------------------

**గవర్నర్**

జాతీయ యువజనోత్సవంలో భాగంగా జాతీయ వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్-2026 పోటీకి తెలంగాణ నుంచి ఎంపికైన వారు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో నిన్న కలిశారు. నిబద్ధత, సృజనాత్మకత, పట్టుదలతోనే కఠిన ఎంపిక ప్రక్రియలో ఈ యువ సాధకులు విజేతలుగా నిలిచారని గవర్నర్ ప్రశంసించారు. ఈనెల 8న ఢిల్లీలో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి ప్రారంభిస్తారు.

**జీఎస్**

------------------------

**భట్టి**

ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ సవాళ్ల మధ్య సింగరేణి సంస్థ మనుగడను కాపాడుకోవడం, కార్మికుల సంక్షేమం కోసం చేపట్టాల్సిన చర్యలపై శాసనసభ సమావేశాలు ముగిసిన 10 రోజుల్లోగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు సంస్థ సీఎండీ, డైరెక్టర్లతో ఒక

ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణిలోని ఉద్యోగులకు అమలు చేస్తున్న రూ.కోటి ప్రమాద బీమా పథకాన్ని, విద్యుత్‌శాఖలోని డిస్కంలలో పనిచేస్తున్న ఉద్యోగులకూ వర్తింపజేస్తామని, అదే తరహాలో రాష్ట్రంలో పనిచేస్తున్న అన్ని శాఖల ఉద్యోగులకు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సింగరేణి పరిధిలోని ప్రాంతీయ ఆసుపత్రుల్లో పెండింగ్‌లో ఉన్న వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పోస్టులను రాబోయే 2026 మార్చి నాటికి పూర్తిగా భర్తీ చేస్తామన్నారు.

**డెస్క్**

---------------------------

**బండి సంజయ్**

కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జమ్మికుంట డిగ్రీ, పీజీ కాలేజీ స్థలంలో సింథటిక్ స్టేడియం నిర్మాణానికి ఆరున్నర కోట్ల రూపాయలను మంజూరు చేసిన నేపథ్యంలో కేంద్ర మంత్రి ఈరోజు కాలేజీ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అవసరమైతే మరిన్ని నిధులు తెచ్చి స్టేడియం నిర్మిస్తామన్నారు.

**పీటీసీ - కరీంనగర్**

-----------------------------

**అండర్–17 బాలుర కబడ్డీ పోటీలు**

69వ జాతీయస్థాయి అండర్–17 బాలుర కబడ్డీ పోటీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏడూళ్ళ బయ్యారంలో ఈ ఉదయం ప్రారంభమయ్యాయి. క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ.. కబడ్డీ చెమటతో, శ్రమతో ఆడే క్రీడ అని.. గెలుపు–ఓటములు సహజమని.. ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు.

**బైట్ మంత్రి వాకాటి శ్రీహరి**

అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు గెలుపు– ఓటమిని సమానంగా స్వీకరించి, అనుభవాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు.

**PTC-B. KGM**

------------------------

**పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అదికారులను ఆదేశించారు. హన్మకొండ కలెక్టరేట్ లో జరిగిన సమీక్షలో ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి, యూరియా, ఎయిర్ పోర్ట్ అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్ రింగ్ రోడ్, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వంటి పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు.

**పీటీసీ - వరంగల్**

------------------------------------

**వాతావరణం**

రాష్ట్రంలో చలి తీవ్రత కొనసాగుతోందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. వచ్చే రెండు రోజుల పాటు పలు ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వెల్లడించింది.

**పీఎస్**

-----------------------------

**ఎస్ కౌంటర్**

ఛత్తీస్‌గఢ్‌లో 26 మంది మావోయిస్టులు సుక్మా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ ఎదుట లొంగిపోయారు. వీరిలో ఏడుగురు మహిళలు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులపై 64 లక్షల రూపాయల రివార్డులు ఉన్నట్లు ఎస్పీ చెప్పారు.

**డెస్క్**

--------------------------------

**రవాణా**

సంక్రాంతి రద్దీ నేపథ్యంలో ప్రైవేట్ బస్సుల్లో అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని రవాణాశాఖ హెచ్చరించింది. ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది. సరకు రవాణా చేసే బస్సులను సీజ్ చేస్తామని ఓ ప్రకటనలో స్పష్టం చేసింది.

**డెస్క్**

------------------------------